## వైభవంగా రథసప్తమి వేడుకలు

-రథసప్తమి పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి





వివరాలు 2లో

సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 5 ఫిబ్రవరి 2025 : పేజీలు 8

# డీ కేటీలో రియల్ ఎస్టేట్



**-గత ప్రభుత్వంలో మొదలు,,**

**-ఈ ప్రభుత్వంలో కొనసాగింపు,,,**

**-నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు,,**

**-చోద్యం చూస్తున్న అధికారులు,,,,**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఆ మండలంలో నిబంధనలే ఉండవు. ఒకవేళ నిబంధనలను పాటించకుండా వ్యవహరించిన అడిగే అధికారే కనిపించరు. అది మారుమూల ప్రాంతమైన, రోడ్డుపక్కనే ఉన్న, ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో ఉన్న అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చోటు. గత ప్రభుత్వంలో మొదలైన డీకేటీలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఈ ప్రభుత్వంలో జోరుగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. రోడ్డుపైనే ఓబిలి క్రాస్ నందు బహిరంగంగా కనిపిస్తున్న ప్రతిరోజు అధికారులు అదే మార్గం గుండా వెళ్తున్న పట్టించుకోవడం లేదంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఈ నిర్మాణాల వెనుక నాయకులతో పాటు రెవిన్యూ అధికారుల పాత్ర కూడా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**గత ప్రభుత్వంలో మొదలు,,నేడు కొనసాగింపు**

గత వైసిపి ప్రభుత్వం లో ఈ డికెట్ భూమిలో రియల్ దందా మొదలైంది. అయితే అందులో నాయకుల పాత్ర కంటే రెవిన్యూ శాఖలో పని చేసే వాళ్ళ పాత్రే కీలకం అని, ఈ రియల్ ఎస్టేట్ దందాలో వాళ్ళే భారీగా లాభపడ్డారని సమాచారం.ప్రస్తుత ప్రభుత్వంలో కూడా ఈపనులు కొనసాగుతున్నాయి అంటే పరిస్థితిఎంతో అర్థం చేసుకోవచ్చు.మరి అధికారులకు రోడ్డుపైనే జరుగుతున్న నిర్మాణాలు కనిపిస్తున్నాయో లేదో తెలియదుగాని నిబంధనలు అయిన వారికి ఒకలాకానీ వారికి మరోలా ఉండకూడదు అని ప్రజలు తెలియజేస్తున్నారు. పెనగలూరు మండలం లో భూమి ఏదైనా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు వ్యవహరిస్తూ ప్రభుత్వ భూముల్లో ఇల్లులు, ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారు.ప్రభుత్వం భూ పంపిణీలో ఇచ్చిన భూమిలో సాగుతప్ప ఇతర వ్యవహారాలు చెయ్యకూడదు అని ఉన్నా, ఇక్కడ అధికారులకు మాత్రం ఆ నిబంధనలు గుర్తుకు రావు.ఎంత సేపు సామాన్యులకు రూల్స్ చెప్పే అధికారులు మిగిలినవారు నిబంధనల మేర వ్యవహరించేలా చర్యలుచేపట్టాలని ప్రజలు కోరుతు న్నారు.ఒబిలి క్రాస్‌లో డికెట లో రియల్ ఎస్టేట్ పనులు జోరుగా కొనసాగుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు.

## ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

**- 9ఎర్రచందనం దుంగలు స్వాధీనం**

**-పారిపోయిన వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో ఆరుగురు



ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, వారి నుంచి 9ఎర్రచందనం దుంగలను ఎర్రచందనం టాస్క్ ఫోర్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ . పీ శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ . బాలిరెడ్డి మార్గనిర్దేశకంలో ఆర్ఐ (ఆపరేషన్స్) కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ కేఎస్కే లింగాధర్ టీమ్ స్థానిక ఎఫ్బీఒ జి అనిల్ కుమార్ తో కలసి, సోమవారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. వీరు ఆ ప్రాంతంలోని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళుతూ మంగళవారం ఉదయం వీరబల్లి మండలం జరికోన వద్దకు చేరుకున్నారు. అక్కడ కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని హెచ్చరించినా ఖాతరు చేయక పోవడంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేశారు. కాగా వారిలో కొందరు పారిపోగా వెంబడించి మిగతా 2లో

## కంకర వేశారు.. రోడ్డు మరిచారు..


**-పది నెలలు గడిచిన పూర్తికాని కేతరాజు పల్లి రోడ్డు,,,**

**-నిత్యం నరకం అనుభవిస్తున్న ప్రజలు,,,**

**-వాహనాలు వెళితే ఇరువైపులా ప్రజలకు గాయాలే,,**

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** పెనం నుండి పొయ్యి మీద పడ్డట్లు తయారయింది పుల్లంపేట మండలం నాగూరు నాగపట్నం కాలనీవాసుల పరిస్థితి. ఒకప్పుడు వర్షం వస్తే దళాయపల్లి బయట నుండి పుల్లంపేట మిగతా 2లో





సూర్య

బుధవారం
5 ఫిబ్రవరి 2025

## తలుపులలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ




**పీలేరు మేజర్ న్యూస్:** ముందస్తు ఆరోగ్య పరిక్షలతో క్యాన్సర్ మహమ్మరికి అడ్డుకట్ట వేయవచ్చునని ప్రదాన వైద్యాధికారి డా:రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా డా:రమేష్ రెడ్డి మాట్లాడుతూ, శరీరములో సాధారణ ఆరోగ్యసమస్యలు దీర్ఘకాలంగా బాదిస్తుంటే వ్యాధులనిర్ధారణ చేసుకొని నివారణ చర్యలు పొందడమే కాకుండా, పొగాకు వాటి ఉత్పత్తులు నమలడం,తినడం ,పీల్చడం లాంటివి చేయరాదని ,ఈ కారకల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం పొంచి ఉందని, ప్రమాద కారకాలు నుండి తననుతాను రక్షించుకోవాల డా:రమేష్ రెడ్డి తెలిపారు. మంచిఅలవాట్లతో – మనమంతా క్షేమం అంటూ నినాదాలు చేస్తూ ,ఆశా కార్యకర్తలు ఏయన్.యం,సహకారంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డా:చంద్రశేఖర్ నాయక్,పర్యవేక్షణాధికారులు ,ఏయన్ యం లు, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు ద్రోహం చేస్తే కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెబుతాం

### - 'దళిత దీక్ష'లో వీసీకే నేత పీటీయం శివప్రసాద్ హెచ్చరిక



**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ఎస్సీ,ఎస్టీలకు ద్రోహం చేస్తే,రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని కూల్చేస్తామని విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం స్థానిక బెంగళూరు రోడ్డులోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద "దళిత దీక్ష" పేరుతో వీసీకే పార్టీ, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సంయుక్తంగా నిరాహార దీక్ష చేపట్టారు.తథాగతుడు గౌతమ బుద్ధుని చిత్రపటం ముందు మోకరిల్లి త్రిశరణ,పంచశీల పటించి తన జన్మదినం రోజునే శివప్రసాద్ దీక్షను ప్రారంభించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఈ దీక్ష కొనసాగింది. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలు కాంగ్రెస్ కు సంప్రదాయ ఓటు బ్యాంకుగా ఉండేవారని, 2019 ఎన్నికల్లో వారంతా వైకాపాకు ఓట్లేయడంతో 29 ఎస్సీ,7 ఎస్టీ నియోజకవర్గాల్లో కొండేపి మినహా అన్ని నియోజకవర్గాల్లో వైకాపానే గెలుపొందిందని చెప్పారు.జగన్ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు ద్రోహం చేయడంతో ఆగ్రహించిన ఎస్సీ,ఎస్టీలు 2024 ఎన్నికల్లో తెదేపా గెలుపుకు ఓట్లు వేశారని,దీంతో రెండు ఎస్సీ,రెండు ఎస్టీ నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్ని రిజర్వుడు నియోజకవర్గాల్లోనూ తెదేపా విజయకేతనం ఎగురు వేసిందని చెప్పారు. కార్యక్రమంలో బాస్ నాయకులు నీరుగట్టి రమణ,చాట్ల బయన్న,వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య,మీడియా సెక్రటరీ టి.ఎ. పీర్ బాషా,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దపాలెం రవిశంకర్ లతోపాటు బాస్ మరియు వీసీకే నాయకులు సొన్నికంటి రెడ్డెప్ప,వై.చిన్నా,తలారి కృష్ణ,బురుజు జనార్దన్,బురుజు రెడ్డిప్రసాద్,బైనేని సురేష్,చాట్ల కళ్యాణ్, నీరుగట్టి రాజేష్,వై.గంగాధర్,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ విడుదల

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఎస్సీ వర్గీకరణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ఉద్యమాల బాట పట్టిన మాదిగల ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ హైదరాబాదులో ఎల్బీ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ 2025 ఫిబ్రవరి 7వ తేదీన ఉదయం 11 గంటలకు కార్యక్రమం జరుగునని ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న మాదిగ సోదరులందరూ తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద నాగేశ్వర తెలియజేశారు మంద కృష్ణ మాదిగ మాదిగల ఆశాజ్యోతి ఇటీవల ఆయన మాదిగల కోసం చేసిన పోరాటాన్ని గుర్తించి ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించిందని ఆయన చేసే ఉద్యమం న్యాయమైందని పరోక్షంగా ప్రభుత్వ గుర్తించినట్లు ఉందని ప్రస్తుత ప్రభుత్వాలైన తమ కోరికను తీర్చాలని మంద కృష్ణ మాదిగ ఆశయాలు నెరవేర్చడానికి మాదిగలందరూ అలుపెరగని పోరాటం చేసి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఈటమరాపురం సుబ్రహ్మణ్యం స్థానిక నాయకులు శ్రీనివాసులు వెలగచర్ల సిసింద్రీ టంగుటూరి హరి ప్రసాద్ పాల్గొన్నారుపాల్గొన్నారు




## వైభవంగా రథసప్తమి వేడుకలు

### -రథసప్తమి పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి

**కడప సిటీ, మేజర్ న్యూస్:** తిరుమల గడప దేవుని కడపలో మంగళవారం వైభవంగా రథసప్తమి వేడుకలు నిర్వహించారు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కడప శాసనసభ్యులు ఆర్ మాధవి రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, కడప నగర మేయర్ సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం భాష తదితర ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు ఈ రథసప్తమి వేడుకలకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది ఈ స్వామివారిని దర్శించుకోవడానికి జనం భక్తులు బారులు తీరారు జనం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమైన రథసప్తమి సాయంత్రం 6 గంటలకు ముగిసింది ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి తిరుమల దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.ఈరోజు ఉదయం స్వామివారిని ఎమ్మెల్యే గారు కుటుంబ సమేతంగా దర్శించుకుని, మధ్యాహ్నం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. రథసప్తమి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పాలంపల్లి సుబ్బారెడ్డి, బాలిశెట్టి రవి, ద్వారకానాథరెడ్డి, యువరాజ్, కృష్ణారెడ్డి, ఎద్దుల శంకర్, రాజా తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

**(మొదటి పేజీ తరువాయి)** ఆరుగురిని పట్టుకోగలిగారు. ఆ ప్రాంతం లో వెతుకగా 9ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి, దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. పారి పోయిన వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు ఈ కేసును నమోదు చేసుకున్న ఎస్ఐ ఎండీ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వీ శ్రీనివాస రెడ్డి, ఎండీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కంకర వేశారు.. రోడ్డు మరిచారు..



**(మొదటి పేజీ తరువాయి)**కేతరాజుపల్లి వెళ్లేందుకు నాగూరు నాగపట్నం మీదుగా వెళ్లాలంటే నరకం కనిపించేది. ఏదో అనేక ప్రయత్నాల తర్వాత ఈ రోడ్డును నిర్మించేందుకు నాయకులు అధికారులు శ్రద్ధ వహించి పనులు ప్రారంభించారు. అయితే ఇక్కడి ప్రజల పరిస్థితి ఎలా ఉందంటే అప్పుడు రోడ్డు దారుణంగా ఉందని వేడుకుంటే ఇప్పుడు ఉన్న రోడ్డు ప్రజల ప్రాణాలతోనే చెలగాటమాడే పరిస్థితి. ఎందుకంటే రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడం, దాదాపు పది నెలల క్రితం కంకర వేసి అలాగే వదిలేయడంతో నేడు ఆ దారిన వెళ్లాలంటే ఒకవైపు వాహనాలు రిపేర్లు అవుతుంటే, మరోపక్క ఈ దారిలో వాహనాలు వెళితే చాలు రోడ్డుపై ఉన్న కంకర రహదారికి ఇరువైపులు ఉన్న ఇళ్లపై పడుతూ అక్కడ ఉన్న ప్రజలకు గాయాలు రుచి చూపిస్తున్నాయి. రోడ్డు వస్తుందని ఆనందించే లోపు పది నెలలైనా రోడ్డు పూర్తి కాకపోవడం అటు ఉంచితే ఈ రహదారిలో ఏదైనా వాహనాలు వెళితే ఇంట్లోకి వెళ్లి దాకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కాలనీవాసుల ఆవేదనలను, ఈ రహదారి వైపు వెళ్లే ఇతర గ్రామస్తుల పరిస్థితిని అర్థం చేసుకొని అధికారులు నాయకులు వెంటనే ఈ రహదారిని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**నాయకులారా కొంచెం పట్టించుకోండి?**

మనుషులు లేని చోట కూడా రహదారులు నిర్మిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో అనేక సంవత్సరాలుగా నివాసముంటు రోడ్డు నిర్మిస్తే తమ ప్రయాణం సాఫీగా సాగుతుందని ఆశగా ఎదురుచూస్తున్న నాగూరు నాగపట్నం వాసుల బాధలను కూడా నాయకులు అధికారులు పట్టించుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. మారుమూల గ్రామాలకు కూడా సిమెంట్ రోడ్లు వేస్తూ అభివృద్ధి చేస్తున్న నేటి పరిస్థితుల్లో మా గోడు కూడా పట్టించుకోండి అంటూ పలువురు తమ బాధను తెలియజేస్తున్నారు. చాలామంది నాయకులు తమ పొలాలకు కూడా రహదారులు నిర్మించుకొని ఎటువంటి ఇబ్బంది లేకుండా జీవనం సాగిస్తుంటే, మధ్యతరగతి జీవితానికి అలవాటు పడి కష్టపడి పని చేస్తున్న వారి జీవితాలలో ప్రయాణం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మరి నాగూరు నాగపట్నం కాలనీవాసులతోపాటు ఇతర గ్రామాల ప్రజలు పడుతున్న రహదారి బాధలను ఎవరు తీరుస్తారో వేచి చూడాలి.

## హంద్రీ-నీవా కాలువ నీటి సామర్థ్యాన్ని పెంచితీరాల్సిందే

### - రాయలసీమ ప్రాంతానికి సాగునీరు,త్రాగునీరు అందించాలి - సీపీఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** హంద్రీ-నీవా కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచి, రాయలసీమ ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు అందించాలని,మదనపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు మంచినీరు అందించాలని అందుకు సంబంధించిన నిధులను రాబోయే బడ్జెటులో కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి అధ్యక్షతన నిర్వహించారు.ఈ ధర్నాకు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్,బహుజన సేన రాష్ట్ర నాయకులు శ్రీచందు,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి,జిల్లా కార్యవర్గ సభ్యులు,కృష్ణప్ప, సాంబశివ, మనోహర్ రెడ్డి,సుదీర్ కుమార్,టి.ఎల్ వెంకటేష్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలైన కర్నూలు,నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి,చిత్తూరు,అన్నమయ్య జిల్లాలకు హంద్రీనీవా ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 6 లక్షలకు పైగా ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉందన్నారు.2012 నుంచి కర్నూలు,అనంతపురం జిల్లాలకు నీరు వస్తున్నా ఒక్క ఎకరం ఆయకట్టుకు సాగునీరు ఇవ్వకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. మొదటి దశ కింద అనంతపురం జిల్లాలో 3.45లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి పంట కాలువలు తవ్వలేదన్నారు.ప్రభుత్వాలు మారుతున్నా రాయలసీమ సాగునీటి వనరుల అభివృద్ధి ఆశించినంతగా జరగడం లేదన్నారు. పంట కాలువల కోసం భూసేకరణ కూడా పూర్తి అయిందన్నారు.హంద్రీ-నీవా నుంచి 10 వేల క్యూసెక్కుల నీరు రావడానికి కాలువ వెడల్పు చేయాల్సిన అవసరం ఉందన్నారు.3450 క్యూసెక్కుల నుంచి 6300 క్యూసెక్కుల నీరును విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిందన్నారు.ప్రస్తుతం కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ వేయడానికి 404, 405 జీవోలను విడుదల చేసిందన్నారు.రూ.930 కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు.అయితే కాలువ వెడల్పు చేయకుండా ఇది సాధ్యమయ్యే పరిస్థితి లేదన్నారు.కాలువ లైనింగ్ పనుల వలన భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందన్నారు.ఇదే భావనను రైతు సంఘాలు జలసాధన కమిటీ ఇతర రాజకీయ పార్టీలు వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. హంద్రీ-నీవా కాలువ వెడల్పు చేయడం,పంట కాలువలను తవ్వడం కార్యక్రమా లను తక్షణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు హరి,ఏఐటీయూసీ నాయకులు సురేష్ కుమార్,దేవా, తిరుమల, సలీం బాషా,వేణు గోపాల్ రెడ్డి,రఘునాథ్, తంబయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

**పాస్‌పోర్ట్ పోయినది**

పాలెం రాణి W/O పాలెం రమణ

D.NO.5/72 కుమ్మర మిట్ట రెడ్డీస్ కాలనీ,రాయచోటిటౌన్, అన్నమయ్య జిల్లా. అనే పేరు గల పాస్పోర్ట్, NO .V9878188 రాయచోటి ఆర్టీసీ బస్టాండ్‌లో పోయినది ఎవరికైనా దొరికినచో ఈ కింది నెంబర్కు తెలియజేయగలరు

సెల్.NO.9866509062

# క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయవచ్చు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చునని బి.కొత్తకోట సామజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్,డాక్టర్ హసీనా పర్వీన్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక సి.హెచ్.సీ నందు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గుండె సంబంధిత సమస్యలపై స్టిమి ఎస్.టి.ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్,ఇది కరోనరీ ఆర్టరీ పూర్తిగా మూసుకుపోయినప్పుడు సంభవించే ఒక రకమైన గుండెపోటు అన్నారు.ఇది ప్రాణాంతకమైన వైద్య అత్యవసర పరిస్థితి,దీనిని మాసివ్ హార్ట్ ఎటాక్ లేదా ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ హసీనా పర్వీన్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిలో అనేక రకాలు ఉన్నాయి.ప్రజల్లో క్యాన్సర్ లక్షణాలపై కూడా ఎలాంటి అవగాహన లేదు.ప్రపంచవ్యాప్తంగా కోటి మంది ప్రతి ఏడాది క్యాన్సర్ వ్యాధితో మరణి స్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయన్నారు.ఇక మనదేశం విషయానికి వస్తే ఏటా సుమారు పదకొండు లక్షల మందికి క్యాన్సర్ సోకుతున్నట్టు తెలుస్తోంది.ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్,నోటి క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్, ఊపిరితిత్తులక్యాన్సర్,బ్లడ్‌క్యాన్సర్ వంటివి అధికంగా వస్తున్నాయన్నారు. క్యాన్సర్ రావడానికి వయసు పెరగడం,జన్యుపరమైన కారణాలు, రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం, మద్యపానం, ధూమపానం,చెడు ఆహారపు అలవాట్లు వంటివే కారణాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఉద్యాన కళాశాల అంతర్ రాష్ట్ర క్రీడా పోటీలు

– 450 మంది పాల్గొన్న క్రీడాకారులు



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :**
రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం లో అంతర్ రాష్ట్ర క్రీడా, సాంస్కృతిక పోటీలను ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కే గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్పి మనోజ్ రామ్ నాథ్ హెగ్డే, డి.ఎస్.ఎ డాక్టర్ సూర్యకుమారి అసోసియేట్ డీన్ పిటి శ్రీనివాస్, ఓఎస్ఏ సదరున్నీసా, డాక్టర్ రూత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ముఖ్యంగా ఉద్యాన విద్యార్థులకు అనేక అవకాశాలు, సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత స్థానాలకు చేరాలని ఉద్యాన శాఖ విద్యార్థులకు డాక్టర్ కే గోపాల్ పిలుపునిచ్చారు. అంతర్ రాష్ట్ర క్రీడ సాంస్కృతిక క్రీడలు ఎంతో ఖ్యాతిని ఇస్తాయని అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలలకు మంచి పేరు తెచ్చుకోవచ్చని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో క్రీడలు కూడా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయని ఈ పోటీల్లో పాల్గొనడం ద్వారా వ్యక్తిత్వం వికాసం సమగ్రత పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తారని ఉద్యాన విద్యార్థులకు చదువు, పరిశోధనలకే పరిమితం కాకుండా క్రీడలలోనూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజంపేట ఏఎస్పి మనోజ్ రామ్ నాథ్ హెగ్డే మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. క్రీడలలో తరుచూ పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. తాను కూడా వ్యవసాయ విద్యార్థినేనని అన్నారు. కళాశాలలో చదివే రోజుల్లో విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకోవచ్చనిఆదిశగాప్రయత్నం చేయాలని సూచించారు. డ్రగ్స్, ర్యాగింగ్ లకు దూరంగా ఉన్నప్పుడేక్రమశిక్షణఅలవాటుపడుతుందని అన్నారు. డీఎస్ఏ డాక్టర్ సూర్య కుమార్ మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో అదనపు నైపుణ్యాలు లభిస్తాయని వీటి ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు. అనంతరాజుపేట ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ పి టి శ్రీనివాస్ ప్రసంగిస్తూ ఈ పోటీలకు9కళాశాల నుంచి 450 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలకు ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామనిపిటి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్‌డీన్ లు డాక్టర్ దొరార్జీరావు, నాగరాజు, ఓ ఎస్ ఏ డాక్టర్ సయ్యద్, చివరిగా శుక్రవారం సాయంత్రం నిర్వహించే ముగింపు కార్యక్రమంలో ట్రోపీలు, సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారు.



# శ్రీ కోదండ రామాలయంలో రథసప్తమి వేడుకలు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాద్రిగా పేరొందిన ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం రథసప్తమి పర్వదిన సందర్భంగా టిటిడి పరిరక్షణలో ఆలయ అర్చకులు శ్రీ కోదండ రామస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణ సంప్రదాయ పద్ధతిలో శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ వరులకు శ్రీ సూక్త ,పురుష సూక్త ,నారాయణ సూక్త ప్రకారంగా వైదిక సంప్రదాయ పద్ధతిలో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం పర్వదిన సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులనునూతనవస్త్రాలతోపలురకాలైన కనకభూషణ పుష్పతరువులతో దేదీప్యమానంగా అలంకరించి పల్లకిపై ఆశీనులను గావించి ఒంటిమిట్ట పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈఉత్సవంలో ఒంటిమిట్ట ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని యధా శక్తిగా స్వామివారికి టెంకాయ, కర్పూరము, తాంబూలం, పండ్లు ఫలాలు, పూలమాలలు సమర్పించి దీవెనలు అందుకున్నారు. శ్రీరామ కీర్తనల మధ్య గ్రామోత్సవం కోలాహలంగా సాగింది.సతీ,సోదరసమేతంగా నానా వస్త్రాలంకరణ ధనర్భాలంకరణ శోభితుడై శ్రీ కోదండరామస్వామి గ్రామపరవీధుల గుండా సంచరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరిగింది.

# కరుణించవమ్మా తోపు గంగమ్మ : ఘనంగా రథసప్తమి వేడుకలు

**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్ :**
అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మాండవ్య నదీ తీరాన వెలసిన శ్రీ విజయ చాముండేశ్వరి దేవి ( తోపు గంగమ్మ) ఆలయంలో రథసప్తమి సంద ర్భంగా మహానవ్విద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు రకరకాల పిండివంటలతో చేసిన భోజనాన్ని అమ్మవారి ఎదురుగా రాసులు పోసి శాస్త్రోతంగా పూజలు నిర్వహించారు. బ్రిటిష్ వారి కాలం నుండే ఇక్కడ అమ్మవారు వేలశారని ఒక దశాబ్ద కాలం మునుపు బ్రహ్మాచారి అయిన మల్లికార్జున స్వామి కలలో అమ్మవారు ప్రత్యక్షమై తనకు గుడి నిర్మించాలని ఆదేశించారని వెంటనే ఆయన గుడి నిర్మించడంతో పాటు నాటినుండి నేటి వరకు అదే గుడిలో పూజారిగా అమ్మవారి సేవలోనే జీవితం సాగించడం విశేషం. ప్రతి సంవత్సరం రథసప్తమి నాడు తన ప్రియ భక్తుడైన మల్లికార్జున స్వామికి అమ్మవారు పూనడంతో పూజారి పూర్తి అమ్మవారి వేషధారణలో భక్తులకు రాసిగా పోసిన మహా నైవేద్యాన్ని భక్తులకు పంచి పెడతారు. కోరిన కోర్కెలు తీర్చి కొంగుబంగారంగావెలసినతోపు గంగమ్మ పై భక్తుల నమ్మకం కావున భక్తులు పట్టణం నుండే కాక చుట్టుపక్కల



గ్రామాల నుండి వందలాది సంఖ్యలో పాల్గొంటారు, వారికి వైస్ చైర్మన్ రావూరి రవికుమార్, ఆలయ అర్చకులుఅమ్మవారితీర్థప్రసాదాలను అందించటంతో పాటు భోజన సౌకర్యాన్ని కల్పించారు.

# క్యాన్సర్ రహిత సమాజం కొరకు కృషిచేద్దాం

– జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ పిలుపు



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ వ్యాధిపై పూర్తి అవగాహన ఏర్పరచుకొని ఆ వ్యాధిని పూర్తిగా తరిమికొట్టాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ అన్నారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రపంచంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటని,మనజీవనశైలి,పొగతాగడం,మద్యపానం,గుట్కా వంటి అలవాట్లకు దూరంగా ఉండడం,ఆహార అలవాట్లలో మార్పే క్యాన్సర్ ను జయించే మార్గమన్నారు.క్యాన్సరుపై అవగాహన మరియు ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా క్యాన్సర్ మహమ్మారిని దూరంగా తరిమి వేయవచ్చన్నారు. ఇప్పటివరకు నూరుకుపైగా విభిన్న రకాల క్యాన్సర్లను గుర్తించారన్నారు.ప్రిన్సిపల్‌కల్పన,వైస్‌ప్రిన్సిపల్ రామలక్ష్మమ్మ, ఉపాధ్యాయులు కృష్ణవేణి,ఫర్వాత్‌కౌసర్,ధనలక్ష్మమ్మ,గౌతమి,రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నేహితుడి జయంతిని పురస్కరించుకుని అన్నదానం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తమ స్నేహితుడి అకాల మరణం తోటి స్నేహితులకు తీరని శోకాన్ని మిగిల్చింది.అతడి మొదటి జయంతిని స్నేహితులు ఘనంగా నిర్వహించారు.మంగళవారం బి.కొత్తకోట పట్టణంలోని జ్యోతి చౌక్ నందు స్నేహితుడు జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్నేహానికి సరైన నిర్వచనం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా స్నేహితుడు రూపం మరువలేనిది,మా స్నేహం తిరుగులేనిది,మా స్నేహితుడితో గడిపిన జ్ఞాపకాలతో అనుక్షణంబాధపడుతూనేఉన్నామంటూస్నేహితులుకన్నీటిపర్యంత మన్నారు.జస్వంత్‌నుస్మరించుకుంటూపుట్టినరోజుసందర్భంగాతల్లితండ్రి కుటుంబ సభ్యులతో కలిసి తండ్రి రమణ స్నేహితులందరూ కలిసి స్నేహితుడు జ్ఞాపకార్థంఅన్నదానకార్యక్రమంనిర్వహించారు.కార్యక్రమంలో స్నేహితులుఅల్తాఫ్,గౌస్,శ్రావణ్, సయ్యద్,నరేష్, వినయ్, నరేంద్ర పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్ క్రీడలో యూసఫ్ బాషాకి బంగారు పతకం

– అభినందించిన పలువురు పట్టణ ప్రముఖులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపికి చెందిన షూటింగ్ బాల్ క్రీడాకారుడు మొహమ్మద్ యూసఫ్ భాష అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన క్రీడాకారుడు.రెండవ ఆసియన్ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ లో భాగంగా నేపాల్ దేశంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఇండియా జట్టు పాకిస్తాన్ పై ఫైనల్ పోరులో విజయం సాధించి గోల్డ్ మెడల్ సాధించాడు.ఈ 2వ ఆసియన్ చాంపియన్ షిప్ లో భారత పురుషులు, మహిళల జట్టు గోల్డ్ మెడల్ సాధించాయి.ఇందులో భారత పురుషుల జట్టులో యూసఫ్ మహిళల జట్టు మేనేజరుగా పరశురాంలు గోల్డ్ మెడల్ సాదించినటీంలోవుండటంసంతోషంగావుందనిఅన్నమయ్య జిల్లా అసోసి యేషన్ అధ్యక్షులు గోల్డెన్‌వ్యాలీ రమణారెడ్డి, కార్యదర్శిగౌతమి నరేష్‌బాబు, వైస్ ప్రెసిడెంట్‌రెడ్డిశ్రీనివాస్,సాగర్,కోశాధికారిసాయిశేఖర్‌రెడ్డి,సభ్యులు నాగేంద్రప్రసాద్,పవన్,సురేష్,సయ్యద్‌బాషా,మురళీ,భారతిలు అభినందించారు.





# ఏపీ గౌరవ్ రత్న అవార్డు అందుకున్న సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** ఆదివారం రైల్వే కోడూరు మండలం అన్నమయ్య జిల్లాలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ 11 వ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే కోడూరు తేజ ఫంక్షన్ హాల్ నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భారత్ గౌరవ అవార్డ్స్ 2024-25 సంవత్సరానికి గాను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం కు ఏపీ గౌరవ రత్న అవార్డు అందజేసిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సయ్యద్ మెహతా బేగం ఈ కార్యక్రమాలను తాము ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తున్నా మని ఒక ముస్లిం మహిళగా ఒక రాజకీయ నాయకురాలిగా, ఒక సంఘ సేవకురాలుగా ఎన్నో బాధ్యతలనువిజయవంతంగానిర్వర్తిస్తూ, సమాజం లో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, ముస్లిం మహిళలకు ఆదర్శంగా నిలుస్తూ సామాజిక దృక్పథ కనబరుస్తున్నందుకు గాను ఈ పురస్కారాన్ని ఆమెకు అందజేశామని వారు తెలిపారు. ఈ పురస్కారాన్ని సయ్యద్ మెహతాజ్ బేగం కు అందిస్తున్నందుకు తాము ఎంతో గర్వపడుతున్నా మని కమిటీ సభ్యులు తెలియజేశారు. సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ తాను ఎప్పుడూ సమాజం హితం కోసం పనిచేశానని ఇకముందు కూడా చేస్తానని, తనకిచ్చిన ఈ గౌరవం తన బాధ్యతను మరింతగా పెంచిందని సమాజంలో మహిళల పట్ల చులకన భావం ఎంతో ఉందని ఆ చులకన భావజాలాన్ని తాను రూపుమాపే విధంగా కృషి చేస్తున్నానని తద్వారా మహిళా సాధికార కథకు పెద్దపీట వేసే ప్రయత్నాలు తాను ముమ్మరం చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ముస్లిం సమాజంలో మహిళలు బయటకి రావడమే గొప్ప అలాంటిది ఒక రాజకీయ పార్టీలో రాష్ట్రస్థాయి నాయకురాలిగా కొనసాగుతూ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్లో ఆంధ్ర రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా సమాజంలో మార్పు కోసం తాను శ్రమిస్తున్నానని బడుగు బలహీన వర్గాలకు తాను ఎప్పుడూ అండగా నిలిచానని, ఇకముందు కూడా నిలబడతానని సమాజంలో మార్పే తన ధ్యేయమని ఆమె తెలియజేసింది. ఈ పురస్కారానికి తనను నామినేట్ చేసినందుకు వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ఆంధ్రరాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ , జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం ఆర్ అన్సారి అడ్వకేట్ కు ఆమె కృతజ్ఞతలను తెలియజేశారు.

# అజూర్ డేటా, పవర్ బిఐపై మిట్స్ విద్యార్థులకు అవగహన





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు అడ్వాన్సింగ్ సస్టైనబిలిటీ త్రూ డేటా : అజూర్ డేటా ఇంజనీరింగ్ మరియు పవర్ బిఐ ఇన్ యాక్షన్ అనే అంశంపై మంగళవారం హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ కు తమిముల్ అన్సారీ,ముంబైలోని 3పిల్లర్ గ్లోబల్‌లో అజూర్ డేటా ఆర్కిటెక్ట్ - డేటా ఇంజనీరింగ్ ప్రాక్టీసెస్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో డేటా-ఆధారిత పరిష్కారాల ప్రాముఖ్యతను ఎంతైనా ముఖ్యమని ఆయన అన్నారు. అజూర్ యొక్క డేటా ఇంజనీరింగ్ సామర్థ్యాలను మరియు పవర్ బిఐని ఉపయోగించడంపై విద్యార్థులకు అవగహన కల్పించారు. వ్యూహాత్మక నిర్ణయాలను నడిపించడానికి,స్థిరత్వ సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడానికి శాశ్వత,డేటా ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి సంస్థలు డేటాను ఎలా ఉపయోగించుకోవచ్చో ఆయన వివరించారు. నేటి డేటా ఆధారిత ప్రపంచంలో,ఆర్థిక వృద్ధిని పర్యావరణ సామాజిక బాధ్యతతో సమతుల్యం చేయాలనే లక్ష్యంతో ఉన్న సంస్థలకు స్థిరత్వం కీలక దృష్టిగా మారిందని,క్లౌడ్-ఆధారిత డేటా ఇంజనీరింగ్ మరియు అధునాతన విశ్లేషణ సాధనాల ఏకీకరణ స్థిరత్వ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అజూర్ డేటా ఇంజనీరింగ్ పవర్ బిఐ ముడిడేటానుకార్యాచరణఅంతర్దృష్టులుగా మార్చడానికిశక్తివంతమైనసామర్థ్యాలనుఅంది స్తాయి,స్థిరమైన అభివృద్ధికి వ్యూహాత్మక నిర్ణయం తీసుకోవడాన్ని నడిపిస్తాయన్నారు. విద్యార్థులు వీటిపైఅవగహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కుసుమ,కో-ఆర్డినేటర్ మంజులవిద్యార్థులు పాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

- సురక్ష లైఫ్ కేర్ సొసైటీ జిల్లా కో-ఆర్డినేటర్ ప్రసాద్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని తద్వారా ఆరోగ్యవంతంగా జీవించాలని సురక్ష లైఫ్ కేర్ సొసైటీ జిల్లా కో-ఆర్డినేటర్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చిప్పిలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ప్రజలకు పోషక సామర్థ్యంపై వైద్యశిబిరం నిర్వహించి నామమాత్రపు రుసుంతో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మనిషి శరీరంలో పోషక సామర్థ్య పరీక్షలు ప్రైవేట్ ల్యాబ్ ల నందు చేసుకోవాలంటే రూ.1500 నుండి రూ.2000 వరకు ఖర్చవుతుందని కానీ తమ సొసైటీ ద్వారా కేవలం రూ.70కే చేస్తున్నామన్నారు. ఈ పరీక్ష చేసుకోవడం ద్వారా మన శరీర అవయవాల పనితీరును తెలుసుకోవచ్చని,అందుకు అనుగుణంగా ఆహారాన్ని తీసుకుంటే భవిష్యత్తులో అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి యువ నాయకులు బీదం గురునాథ్ యాదవ్ మాట్లాడుతూ తరచూ వైద్యశిబిరాలు నిర్వహించడం సాధారణమని,అయితే ఇలాంటి పోషక విలువలపై చిప్పిలి నందు వైద్యశిబిరం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఆయన సూచనలతో ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించడం ప్రశంసనీమన్నారు. అదేవిధంగా సురక్ష లైఫ్ కేర్ సొసైటీ వారు ప్రజల ఆరోగ్యానికి సంబంధించి అతి తక్కువ ధరకే పరీక్షలు నిర్వహించి,మందులను సైతం తక్కువ ధరలకే అందజేస్తుండడం అభినందనీయమని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మండల కో-ఆర్డినేటర్ డి.పరిమళ,ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ భార్గవి,వాలంటీర్లు వసుధ, మహేశ్వరి మరియు స్థానిక టిడిపి నాయకులు నయాజ్, షాహిద్, బావాజాన్, నవీన్,రజినీ కుమార్,కిరణ్,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# బహుమతులు కైవసం చేసుకున్న శ్రీ నలంద విద్యార్థులు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల పోటీలలో బహుమతులు సాధించారని పాఠశాల ఇన్చార్జి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాబు తెలిపారు వీరు మాట్లాడుతూ ఫిబ్రవరి 1,2వ తేదిలలో కడప బాలోత్సవం రెండో పిల్లల పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన లఘు నాటిక సీనియర్ బృందంలో ద్వితీయ బహుమతి, కోలాట బృందం సీనియర్ విభాగంలో ద్వితీయ బహుమతి, అలాగే సబ్ జూనియర్స్ విభాగంలో ఇంగ్లీష్ రైమ్స్ లో యతీశ్వర్ రెండవ తరగతి ప్రథమ బహుమతి సాధించారని వారు తెలిపారు. ఈ విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి ఎం పద్మజ అభినందించారు వీరు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు విషయ పరిజ్ఞానం పెంపొందించే విధంగా కార్యక్ర మాలను రూపొందించడం అందులో విద్యార్థులు పాల్గొనడం చాలా సంతోషదా యక మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య మాట్లాడు తూ ఈ విజయాలను సాధించుటకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, అలాగే ప్రోత్సహించినటువంటి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బీనా ,శివ, దేవిక, లలిత సునీల్ తదితరు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపి నాయిబ్రాహ్మణ సమితి నియోజకవర్గం నూతన కమిటీ ఎంపిక

- అధ్యక్షుడిగా బి.హరిచంద్ర ప్రసాద్ నియామకం





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఏపీ నాయి బ్రాహ్మణ సమితి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మంగళ ప్రభాకర్,ఉమ్మడి చిత్తూరు జిల్లాల కన్వీనర్ చింతకుంట కేశవులు ఆదేశాల మేరకు నాయి బ్రాహ్మణ సమితి తంబళ్లపల్లి నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో తంబళ్లపల్లి నియోజకవర్గం అధ్యక్షుడిగా బి.హరిచంద్ర ప్రసాద్,బి.కొత్తకోట మండల అధ్యక్షుడిగా జె.మల్లికార్జున, కార్యదర్శిగా బి.గణేష్ (గణి),ఉపాధ్యక్షుడిగా ఎస్.రమేష్ మరియు కమిటీ సభ్యులుగా బి.చంద్ర, బి.సూరి, బి.మణికంఠ, బి.వెంకటేష్, ఏ.విశ్వనాథ్ ,కే.భాస్కరలను నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. నాయి బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం కోసం నూతన కమిటీ పనిచేయాలని సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని,నాయి బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం అలుపెరగని కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. మా ఎంపికకు సహకరించిన నాయి బ్రాహ్మణులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు స్పష్టం చేశారు.

# యోగాతోనే ఆరోగ్యం పదిలం

- డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి



**కలికిరి మేజర్‌న్యూస్ :** యోగాతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని యోగా శిక్షకులు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఆమె స్థానిక ఎస్ డబ్ల్యు ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో 12 రకాల యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాల పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి దైనందిన యాంత్రిక జీవితానికి అలవాటు పడి ఆటు పోట్లను ఎదుర్కొంటున్న యువత బంగారు భవిష్యత్తుకు బాటవేసేందుకు రథ సప్తమి సందర్భంగా ఆమె తమ శిష్యురాలుప్రసన్న,న్యాయ సలహాదారు డా. రాయల సుధాకర్ లతో కలిసి కళాశాల కు విచ్చేసి ఆసనాలు, ప్రాణాయామం, సూర్య నమ స్కారాలు చేయించారు. ఒక్కొక్క ఆసనం వేయిస్తూ వాటి ప్రయోజనం గూర్చి క్షుణ్ణంగావిశదీకరించారు. శిక్షణ కోర్స్ లో చేరి పరిపూర్ణమైన శిక్షకులుగా కావాలనికోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డా. అంజలి దేవి, ఎన్ ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.


# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో రాయచోటి వాస్తవ్యులు పి.మనోహర్,పి. మనస్వి దంపతుల కుమారుడు పి.రెడ్డి దార్విక్ 3 వ పుట్టినరోజు సందర్భంగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ తెలిపారు. అనంతరం దాతలు పి.మనోహర్,పి.మనస్వి దంపతులు మాట్లాడుతూ ఈరోజు మా కుమారుడు పి.రెడ్డి దార్విక్ 3 వ పుట్టినరోజు పురస్కరించుకొని మా వంతు గా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఛైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర(బబ్లూ),దాత కుటుంబ సభ్యులు ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా రథసప్తమి వేడుకలు

## సూర్యప్రభ వాహనంపై వెంకటరమణుడు




పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించగా సూర్యప్రభ వాహనంపై వెంకటరమణుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఆలయంలో ఉదయాస్తమాన వెంకటరమణునికి ఆలయ పేద పండితులచే పంచామృతాభిషేకం సహస్రనామార్చన తదితర పూజ కైకర్యాల అనంతరం వెంకటరమనుడు కన్నుల కనువిందుగా ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వెంకటరమణుడు సూర్యప్రభ వాహనంపై పురవీధుల గుండా గోవింద నామస్మరణతో భక్తులకు దర్శనం కల్పించగా ప్రతి ఇంటి నుండి భక్తులు స్వామివారికి కాయ కర్పూర నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు ఆలయ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ సిబ్బంది, ఉభయ దారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవీరభద్రస్వామి మహా కుంభ నివేదన





పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఉన్న భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ చైర్మన్ గూడూరు గురుప్రసాద్ ఆధ్వర్యంలో వీరభద్రునికి మహా కుంభ నివేదనను ఆర్పించారు. అంతకమునుపు శ్రీవీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బసవరాజు స్వామివారికి మహా కుంభ నివేదనను ఆర్పించి ఖడ్గ మంత్రాన్ని జపించారు. స్వామివారి ముందు అన్నం రాశిగా పోసి అందులో వివిధ రకాల కూరగాయలు, పంచామృతం, అప్పలను నైవేద్యంగా పెట్టి మహా మంగళ హారతులను పట్టారు. అనంతరం భక్తులకు మహా ప్రసాదాన్ని పంచిపెట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

**వీరభద్రుడుని దర్శించుకున్న మున్సిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ :**

శ్రీవీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమిని పురస్కరించుకొని మహా కుంభనివేదన చేపట్టారు. శాస్త్రోక్తంగా చేసిన పూజాకార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ హాల్ గంగాధరరెడ్డి, జేసీఎస్ ఇన్చార్జి పార్నపల్లె కిషోర్, కో-ఆప్షన్ చంద్రమౌళిలు దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు రుద్రమూర్తి వారికి శాలువతో గౌరవ సత్కారం చేశారు.

# పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తా

## వైకాపా మండల ఉపాధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్



వేంపల్లె, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తామని వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం వైకాపా మండల నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షునిగా కె.రవిశంకర్ గౌడ్ ని అధిష్టానం నిర్ణయించింది. గతంలో రవిశంకర్ గౌడ్ యువజన విభాగానికి కన్వీనర్ గా పనిచేశారు. ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, పార్టీ అధిష్టానం నిర్ణయాలకు అనుగుణంగా పని చేస్తామన్నారు. వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు సమిష్టిగా పోరాడుతామన్నారు.

# క్యాన్సర్‌ను నిర్లక్ష్యం చేయొద్దు -సకాలంలో వైద్యం తీసుకోండి

## డాక్టర్ మేరీ ఎల్సా



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని టేకూరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీలు, సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.మేరీ ఎల్సా మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి భారతదేశంలో ఎక్కువగా వ్యాప్తి చెందడం వలన భారత మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ రకాల సర్వేలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఏ ఎన్. యం మరియు ఆశా కార్యకర్తలు ప్రజల్లో క్యాన్సర్ యొక్క లక్షణాలు ఏ విధంగా వ్యాప్తి చెందుతుందో ప్రజలకు సమావేశాల ద్వారా అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. కొన్ని రకాల క్యాన్సర్ వ్యాధి ఆహారపు అలవాట్లు, ఆహార నియమాలు సరిగా పాటించకపోవడం, జీవన శైలి సరిగా లేకపోవడం వల్ల, ముఖ్యంగా నోటికి, కాలేయం క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఆహార నియమాలు సరిగా పాటించకపోవడం వలన, అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వలన సర్వేకల్ క్యాన్సర్, బెస్ట్ క్యాన్సర్ వస్తుందని తెలిపారు. కాన్సర్ సంబంధించినటువంటి లక్షణాలు ఎవరికైనా కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించి, సరైన పరీక్షలు చేపించి సరైన సమయంలో వైద్యం అందించినట్లయితే క్యాన్సర్ ను నివారణ చేయవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ నిర్మల, ఆరోగ్య అధికారులు సాదు వెంకటేశ్వర్లు, రఘురాం, సరస్వతి కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# మోటర్ బైకును ఢీకొన్న ట్రాక్టర్

## రోడ్డు ప్రమాదంలో ఐటిఐ ఉద్యోగి మృతి



వేంపల్లె, మేజర్‌న్యూస్ :వేంపల్లె గ్రామంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వేముల ఐటిఐలో పని చేస్తున్న రమేష్ యాదవ్ (35)అనే ఉద్యోగి మృతి చెందాడు. బంధువులు చెప్పిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. వేముల గ్రామానికి చెందిన శ్రీనివాసులు, నారాయణమ్మ కుమారుడైన రమేష్ యాదవ్ అనే వ్యక్తి వేముల ప్రభుత్వ ఐటిఐలో అటెండర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. మృతుడు రమేష్ యాదవ్ పెండ్లిమర్రి మండలంలోని తిప్పరాజుపల్లెలో శోభారాణిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఎడాది పాప తన్మహి ఉంది. అత్తాగారి ఊరు అయిన తిప్పరాజుపల్లెలోనే నివాసం ఉండి ప్రతి రోజు వేములకు మోటర్ బైకులో వెళ్లి వచ్చేవాడు. అయితే మంగళవారం నాడు కూడ ఐటిఐలో విధులను ముగించుకొని మోటర్ బైకులో తిరిగి తిప్పరాజుపల్లెకు రమేష్ యాదవ్ వెళ్తుండగా వేంపల్లెలోని ఫైర్ స్టేషన్ వద్ద వేంపల్లె నుండి ఒక్కన్నగారిపల్లెకు వెళ్లుతున్న ట్రాక్టర్ ఢీకొని అక్కడక్కడే మృతి చెందాడు. . సంఘటనను చూసిన ప్రజలు వేంపల్లె ఆసుపత్రికి మానవతా వాహనంలో తరలించారు. ఉద్యోగి రమేష్ మృతి చెందడంతో బంధువులు, భార్య శోభారాణి కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతున్ని భార్య శోభారాణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రతి ఒక్క చెరువును నిండుకుండలా నింపడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యం

## నీటిని విడుదల చేసిన బీటెక్ రవి




లింగాల, మేజర్ న్యూస్: లింగాల మండలంలోని వెలిదండ్ల పంప్ హౌస్ల వద్ద పూజలు చేసి టెంకాయలు కొట్టి హారతులు ఇచ్చారు.అనంతరం మోటర్ స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అలాగే ఆయన మీడియాతో మాట్లాడుతూ 10 ఏళ్ల పాలనలో వైయస్, జగన్ సిఎంలుగా పని చేశారు అయిన కూడా పులివెందుల ప్రజల త్రాగునీటి ఎద్దడిని తీర్చలేక పొయ్యారు అని అన్నారు. వైస్ ఫ్యామిలీ వల్ల పులివెందుల ప్రజలకు ప్రయోజనం శూన్యం, ఎంపీ అవినాష్ రెడ్డి జూదం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది జూదం ఆడేవాళ్ళను ఆడించే వాళ్ళను ప్రక్కన పెట్టుకొని జూదం గురించి మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. మేము పులివెందులలో జూదం ఆడే క్లబ్ లను కూడా మూయించడం జరిగింది. జూదంను పులివెందులలో కట్టడి చేయడం జరిగింది పులివెందులలో ఎక్కడ జూదం లేదు. డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు గారు చెప్పినట్లు పులివెందుల ఎమ్మెల్యే మీద అనర్హత వేటు పడటం ఖాయం పులివెందులకు ఉపఎన్నిక వస్తుంది. అని అన్నారు. అలాగే మా కూటమి ప్రభుత్వంలో వేసవిని దృష్టిలో ఉంచుకుని పులివెందులలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పులివెందుల నియోజకవర్గంలో అన్ని చెరువులను నీటిని నిండుకుండలా నింపుతామన్నారు.నీటి సమస్య ఉన్న చోట్ల మా ప్రభుత్వం బోర్లు వేపించి పులివెందుల ప్రజలకు నీటి సమస్య ఎక్కడ రాకుండా మా ప్రభుత్వం అన్నివిధాలా ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి, లింగాల మండలం నాయకులు, కార్యకర్తలు,ఆ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి బలం ప్రజలు కార్యకర్తలే

## జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయ్యేంతవరకు పార్టీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం
## వైకాపా పార్టీపదవులు పొందిన వారికి ఘన సన్మానం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో వైకాపా పార్టీలో పదవులు పొందిన వారికి మంగళవారం మాజీ ముఖ్యమంత్రి జగన్‌హన్ రెడ్డి, జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఇరువు రాష్ట్రాల నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీడైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు హాజరై పదవులు పొందిన జిల్లా ఉపాధ్యక్షుడు డి శశికాంత్ రెడ్డి, కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, బెల్లం ప్రవీణ్‌కుమార్ రెడ్డిలను దుష్యాల్వాలతో, పూల హారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పదవులు పొందినవారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి ఈ పదవులు కట్ట పెట్టినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి బలం ప్రజలు కార్యకర్తలేనని, నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన తోడుగా ఉంటారని. రాబోయే రోజులు మళ్లీ మనవేనని, కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మళ్లీ కావాలని కోరుకుంటున్నారన్నారు. ఎంత కష్టకాలంలోనైనా పార్టీకి అండగా ఉంటామన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులను రసూల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ అంబక పల్లె నారాయణస్వామి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్లపల్లి కిషోర్, కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, చంద్రమౌళి, నాగరాజు, కనక, చలపతి తదితరు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందస్తు పరీక్ష - క్యాన్సర్ నుండి సురక్ష

## డాక్టర్ శ్రీ లలిత




మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్సి ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి అధ్యక్షతన మైదుకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీ లలితా అన్ని రకాల క్యాన్సర్లపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ లలిత మాట్లాడుతూ క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించినట్లయితే క్యాన్సర్ నుండి పూర్తిగా బయటపడవచ్చునని తెలియజేశారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం సురక్షితం కానీ బహు లైంగిక సంబంధాలు కలిగి ఉండటం చిన్న వయసులో గర్భం దాల్చటం ఎక్కువసార్లు గర్భం దాల్చడం తల్లి పాలు తక్కువగా ఇవ్వటం లేదా తల్లిపాలు ఇవ్వకపోవడం ఎక్కువ కాలం గర్భనిరోధక మాత్రలు వాడటం, ధూమపానం చేయటం పొగాకు ఉత్పత్తులను నమలటం, మద్యం సేవించడం, ఉన్నట్టుండి ఒక్కసారిగా బరువు తగ్గటం వంటి లక్షణాలు కనిపిస్తే డాక్టర్ను సంప్రదించి తగిన పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను నిర్ధారించవచ్చునని తెలియజేశారు. చివరగా విద్యార్థులు, అధ్యాపకుల సందేహాలకు డాక్టర్ శ్రీ లలిత, ఐసిటిసి కౌన్సిలర్ ఎం.వి. ప్రసాద్ అడోలిసెంట్ కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. చివరిగా ప్రసాద్ రక్తదానం అపోహల పైన, డాక్టర్ శ్రీ లలిత, అనురాధ లక్ష్మి మహిళా విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి ఆర్ఆర్సి కోఆర్డినేటర్ శ్రీ అయ్యవారి రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆనంద్ రెడ్డి, భాషా, కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకులు శ్రీ నరసింహ రావు, వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్, శ్రీ రాధా రామ్, అనురాధ లక్ష్మి , నవనీశ్వర్ రెడ్డి రామేశ్వర్ రెడ్డి సుబ్బరాయుడు, చెన్నరాయుడు, శ్రీనివాసులు తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కామన్ సీనియారిటి ప్రకటించాలి - యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి



కడప సిటీ, మేజర్‌న్యూస్ : ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఉన్నతీకరణలో భాగంగా భాషోపాధ్యాయులైన తెలుగు, హిందీ, ఉర్దూ, వ్యాయామ ఉపాధ్యాయులకు పాఠశాల సహాయకులుగా 2019 నవంబర్ 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు పదోన్నతులు కల్పించడం అయినది. అయితే పదోన్నతి పొందిన తెలుగు హిందీ ఉర్దూ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాఠశాల సహాయకులుగా నవంబర్ ఒకటవ తేదీ నుండి నాలుగో తేదీ వరకు వివిధ తేదీలలో చేరడం వలన బదిలీల సమయంలోనూ, పదోన్నతుల్లోను కొంతమేర స్పష్టత కొరవడి సీనియార్టీ విషయంలో ఇబ్బందులకు గురవుతున్నారని కర్నూలు మరియు నెల్లూరు జిల్లాలలో కామన్ తేదిని ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా ఉపాధ్యాయుల వివరాలు ఆన్లైన్లో పొందుపరుస్తున్నందున ఇలాంటి సందర్భంలో డిడివో లు అందరూ ఒకే తేదీ కామన్ గా నమోదు చేయుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని డిఈఓ గారు పరిశీలించి పదోన్నతి పొందిన పాఠశాల సహాయకులు తెలుగు,హిందీ,ఉర్దూ మరియు వ్యాయామ ఉపాధ్యాయులకు అందరికీ 2019 నవంబర్ ఒకటో తేదీని కామన్ సీనియార్టిగా ప్రకటించాలని కోరారు. అలాగే 2019లో పదోన్నతి పొందిన కొంతమంది భాషో పాధ్యాయులు గతంలో పనిచేస్తున్న పాఠశాలలోనే పదోన్నతి పోస్టులో చేరారని ప్రస్తుతం అటువంటి వారికి ఆ పాఠశాలలో పదోన్నతికి ముందు భాషోపాధ్యాయులుగా పనిచేసిన తేదీ రావడం లేదని పదోన్నతి పొందిన తేదీనే పాఠశాలలో చేరిన తేదీగా చూపిస్తున్నదని దీనివల్ల బదిలీలలో ఇబ్బందులు తలెత్తున్నాయని తెలిపారు. డీఈఓ షంషుద్దీన్ గారు మాట్లాడుతూ పై సమస్యలను వెంటనే పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకేశవ, చంద్రశేఖర్,కేదార్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ తో బిజెపి రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను మర్యాదపూర్వక కలయిక

## విద్యాధరి విద్యాసంస్థల అధినేత డి. భానుప్రకాశ్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐ.టి., విద్యాశాఖామాత్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేశ్‌తో అమరావతి లోని ఆయన నివాసంలో రాష్ట్రంలో గుర్తింపు పొందిన ప్రయివేట్ విద్యాసంస్థల వివిధ సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో బి.జె.పి. రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్, విద్యాధరి విద్యాసంస్థల అధినేత డి. భానుప్రకాశ్ పాల్గొనడం జరిగింది. భానుప్రకాశ్ నారాలోకేశ్ తో జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని ప్రస్తుత విద్యా వ్యవస్థతీరు, అమలవుతున్న సంస్కరణలు, ప్రైవేట్ విద్యాసంస్థలకు సంబంధించిన చిన్న చిన్న సమస్యలకు సంబంధించి తమ అభిప్రాయాలను, విన్నపాలను ఆయనకు తెలియజేసారు. ఈ సంధర్భంగా ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న క్వాలిఫైడ్ ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు బోధనానైపుణ్యాభివృద్ధి శిక్షణలను అందించి వారిని కూడా వృత్తిపరంగా, ఆర్థికంగా ఎదిగే అవకాశాలను కల్పించాలని, అలాగే విధినిర్వహణలో భాగంగా ఎంతో వత్తిడికి లోనౌతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకందరికి శారీరకంగా మానసికంగా ఉల్లాసాన్ని కల్పించేవిధంగా ఏడాదికోసారి అందరికీ సంయుక్తంగా క్రీడాపోటీలను ఒక క్రీడోత్సవ రూపంలో నిర్వహించేవిధంగా రూపకల్పన చేయవలసిందిగా అభ్యర్థించారు. ఈ రెండు విషయాలపై లోకేష్ సానుకూలంగా స్పందించారని భాను ప్రకాష్ తెలియజేసారు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు రెనీవల్ ను 8 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పెంచుతూ నారాలోకేశ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ భానుప్రకాష్ ప్రత్యేకంగా ఆయనకు తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఇంకా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నారాలోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలతో, ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ దేశంలోనే ఆదర్శ విద్యావ్యవస్థగా రూపొందబోతోందని తెలియజేసారు. అలాగే భానుప్రకాశ్ మాట్లాడుతూ ఈ సమావేశానికి హాజరు కావడానికి మరియు నారాలోకేశ్ తో మాట్లాడడానికి అవకాశం కల్పించి తనకు వెన్నుతట్టి అండగా నిలిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల యం.ఎల్.సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

# వేంపల్లెలో రథసప్తమి వేడుకలు



వేంపల్లి, మేజర్‌న్యూస్: రథసప్తమి పురస్కరించుకుని వేంపల్లెలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి ఉదయాన్నే ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో అభిషేకం,నక్షత్ర హారతి,కుంభ హారతి,మహా మంగళ హారతి, నివేదన, కుంకుమార్చన,తదితర విశేష పూజలు నిర్వహించామని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు. అనంతరం వేదం మంత్రోచ్చరణతో విశేష ఆరాధన,ఉంజల్ సేవ నిర్వహించారు.అలాగే వేంపల్లె పట్టణ పురవీధుల్లో తాళమేలాల మధ్య అంగరంగ వైభవంగా స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి వచ్చిన వేదపండితులు శ్రీనివాస్ రాఘవన్, సత్యనారాయణచార్యులు, పాలకమండలి, మాజీ చైర్మన్లు, సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒరిజినల్ రిజిస్టర్ డాక్యుమెంట్ పోయింది

ఆ భూమికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్:**1158/2016** జారిపోయింది వివరాలు: పగడాల చెన్నరాయుడు(చెంద్రాయుడు),తండ్రి పేరు: పగడాల పెద్ద చెన్నయ్య, చింతరపల్లి గ్రామం,కలసపాడు మండలం, కడప జిల్లా, సర్వే నెంబర్:**1032**, డాక్యుమెంట్ నెంబర్:**1158/2016**. నా అవసర నిమిత్తం **18 -12-24** వ తేదీన చింతల పల్లె నుంచి ఆర్టీసీ బస్సులో బద్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్తుండగా నా డాక్యుమెంట్ జారిపోయింది. ఎవరికైనా దొరికి ఉంటే నా ఒరిజినల్ రిజిస్టర్ డాక్యుమెంట్ అందజేయవలసిందిగా కోరుకుంటున్నాను.సెల్ నెంబర్:**6281619693,9019077918** పగడాల చెన్న రాయుడు ఇంటి నెంబర్ **2/112** చింతల పల్లె గ్రామం కలసపాడు మండలం కడప జిల్లా పిన్ కోడ్ **516193** ఆంధ్రప్రదేశ్ సంప్రదించవలసినదిగా కోరుచున్నాను.

## దోమల నియంత్రణ.. మనందరి భాద్యత

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు మండలం సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే మీటింగ్ సందర్భంగా డాక్టర్ ముంతాజ్ మాట్లాడుతూ రక్తహీనత ప్రాముఖ్యం గురించి తెలిపి గర్భవతులలో, బాలింతలు, చిన్నపిల్లలు మరియు కిషోర బాలికలలో వచ్చు రక్తహీనతను గురించి వివరించి, ప్రపంచ క్యాన్సర్ డే సందర్బంగా క్యాన్సర్ పై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించినారు. సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య. మాట్లాడుతూ ప్రజలు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని లార్వా నిర్మూలన కొరకు ప్రతి శుక్రవారం డ్రైడే ని పాటించాలని సిద్దయ్య అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి: సుబ్రమణ్యం మాట్లాడుతూ పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని పనికి రాని ప్లాస్టిక్ సామానులు గాజు సీసాలను ఇంటికి దురంగా వేయాలని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమములో పి.హెచ్.ఎన్. సుభద్రమ్మ అరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం

### కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు
### వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం




వేంపల్లె, మేజర్‌న్యూస్: వైయస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండి రోడ్డులోని వైయస్సార్సీపీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో ఉన్న 47 మంది క్రియాశీలక సభ్యులతో మండల నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదవులు అలంకరించిన వారందరూ పార్టీ కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. పదవులు అనేటివి చిన్నవి పెద్దవి అని తేడా లేకుండా కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు మునీర్ భాష, రవిశంకర్ గౌడ్ తదితర మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు ఎస్సై ఘన మద్దిలేటి



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని తెల్లపాడు క్రాస్ రోడ్‌లో మంగళవారం కలసపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గణ మద్దిలేటి ఆధ్వర్యంలో వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు జాగ్రత్తలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత పత్రాలు అడిగినప్పుడు చూపించాలి త్రిబుల్ డ్రైవింగ్ మద్యం సేవించి బండి నడపడం లాంటి క్రియలు ఒక పాల్పడితే సహించేది లేదని ఆయన వాహనదారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాచీన సాంప్రదాయ జానపద కళలను ప్రోత్సహించాలి



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు.. రాయలసీమలోని ప్రాంతీయ సాంప్రదాయ జానపద కళలను, కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహించాలని, సెయింట్ ఆంటోనీ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చిత్త, రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ,జానపద చెక్కభజన, కోలాటం, కళాకారుడు ముండ్లపాటి ప్రసాద్ రావుకు లలిత కళాభిరామ పింఛ౦, ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో జరిగిన 20వ వార్షికోత్సవ వేడుకలలో కడప జిల్లా నుండి ఎన్నుకోవడం జరిగింది. అక్కడ పొందిన ఆత్మీయ సత్కారంలో భాగంగా కలసపాడులో మంగళవారం పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి జానపద కళలు ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు. ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సంక్షేమ పథకాలకు అందేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ప్రభావతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు, కొమలామేరి, ప్రీతి, హిందీ ఉపాధ్యాయులు రోశయ్య, తెలుగు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, వినీత్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైష్ణవి విద్యార్థుల సేవాభావం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మంగళవారం వివేకానంద సేవాశ్రమాన్ని సందర్శించి బట్టలు, పండ్లు, కూరగాయలు అందచేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. సేవాశ్రమంలోని అవ్వతాతలను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మనాన్నల పట్ల ప్రేమతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆశ్రమంలోని సేవలు ప్రత్యక్షంగా చూడటం వల్ల పిల్లలకు సామాజిక స్పృహ కలుగుతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పి.రామకృష్ణ ఆశ్రమానికి కావాల్సిన నిత్యావసర సరుకులు అందచేశారు. ఉపాధ్యాయులు కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. అనంతరం ఆశ్రమ వాసులకు భోజనాలు ఏర్పాటు చేశారు. సేవాతత్పరత కలిగిన విద్యార్థులకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలను బహుకరించి అభినందించారు.

## ముసల్ రెడ్డిపల్లెలో సజ్జ, మొక్కజొన్న పంటల పై అవగాహన



కలసపాడు, మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని ముసల్ రెడ్డి పల్లె గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. వ్యవసాయశాఖ అధికారి జాకీర్ షరీఫ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న మరియు సజ్జ పంటల యాజమాన్య పద్ధతుల గురించి ప్రతి రైతు వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేసిన పద్ధతుల సమగ్రంగా విచారించుకొని వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సలహాలను సూచనలను అనుసరించి పంటల పై అధిక దిగుబడి సాధించి గ్రామంలోని ప్రజలు రైతులకు సలహాలు సూచన ఎంతో మేలు జరుగు తుందని వివరించారు. పథకాల గురించి రైతులకు తెలియ చేయడం జరిగిందని ప్రతీ రైతు.మెలుకువలు తెలుసు కొని ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి. పావని, రైతులు పాల్గొన్నారు.

## భృణ హత్యలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### సమాజంలో ఆడ, మగ ఇద్దరు సమానమే



వేంపల్లె, మేజర్‌న్యూస్: భృణ హత్యలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు స్వాతి సాయి పేర్కొన్నారు. గర్భ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, లింగ సమానత్వం, బాల్య వివాహాలు అరికట్టడం, ఫోక్సో చట్టం, మహిళల చట్టం తదితర అంశాలకు సంబంధించిన బేటి బాచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఆశా డే సందర్భంగా తాళ్లపల్లి పిహెచ్సిలో డిప్యూటీ డెమో అధికారిణి రమణమ్మ మాట్లాడుతూ ఆడ, మగ ఇద్దరు సమానమే అని భావించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అలాగే భ్రుణ హత్యలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే గుర్తింపు రద్దుతో పాటు మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తారన్నారు. అంతేకాకుండా ఫుడ్ ఫోర్టిఫికేషన్, ఎనీమియా ముఖ్త్ భారత్, విటమిన్ ఏ లోపంపై డాక్టర్ స్వాతిసాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిజాముద్దీన్, హెచ్ఇ షఫి ఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



చాపాడు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చాపాడు, వెదురూరు గ్రామాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఈ మ్యాగీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో మ్యాగీ మాట్లాడుతూ రవి సీజన్లో వేసిన పంటలను తొందరగా ఈ – క్రాప్ చేయించుకుని ఈ కేవైసీ పూర్తి చేయించుకోవలసినదిగా కోరారు. రబిలో పంట నమోదుకు ఫిబ్రవరి 29 వ తేదీ ఆఖరి తేదీ అని తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏలు గోపి రామ్, జెరూస మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించండి

### విద్యాశాఖ మంత్రిని కలిసిన జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు బిఎస్ రమణారెడ్డి కోరారు. ఆ మేరకు ఉండవల్లిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలల గుర్తింపుని 8 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు, అగ్నిమాపక నిరభ్యంతర సర్టిఫికెట్ గడువును కూడా పెంచాలని విన్నవించారు. అలాగే ఉపాధ్యాయుల సంక్షేమం, లీజు డీడ్ రిజిస్ట్రేషన్, తెలుగు మీడియం అనుమతి పొందిన పాఠశాలలకు ఆంగ్ల మాధ్యమంగా మార్పు తదితర అంశాలపై మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి లోకేష్ అన్ని అంశాలను పరిశీలించి సానుకూల నిర్ణయం తుసుకోంటామని హామీ ఇచ్చారని రమణారెడ్డి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గౌరవాధ్యక్షుడు ఎన్.సోమశేఖర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి బాలసుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# పాలిటెక్నికల్ కళాశాల పేరు రాష్ట్రస్థాయిలో నిలిచాలి

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి






కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులు ప్రతిభా కనపరిచి రాష్ట్రస్థాయిలో కళాశాల పేరు నిలబెట్టాలని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. మంగళ వారం స్థానిక పాలిటెక్నికల్ కళాశాలలో విద్యార్థులు తయారుచేసిన టెక్ వేవ్ ప్రదర్శనలో తయారుచేసిన పరికరాలను ఆయన సందర్శించారు. పాలి టెక్నీకల్ విద్యార్థులు ర్యాలీగా చెప్పట్లతో ఘనస్వాగతం పలికారు అనంతరం రిబ్బన్ కట్ చేసి - ముఖద్వారం లోని సరస్వతి దేవికి పూజలు అనంతరం అండ్రాయిడ్ ఫోన్ ద్వారా జ్యోతి ప్రజ్వలన చేశారు పాలి టెక్నీకల్ విద్యార్థులు - నూతన టెక్నాలజీ తయారు చేసిన ప్రాజెక్టులను - పరిశీలించి వాటి వలన ప్రజలకు ఎలాంటి లబ్ది చేకూరుతుంది అని తెలుసుకొనారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తయారీ నమూనా లో తక్కువ ఖర్చుతో ఎక్కువ లబ్ది చేకూరే విధంగా ఉండలని - అలాగే పర్యావరణం లోని కాలుష్య నివారణకు మంచి నమూనా చేయాలనీ విద్యార్థులకు సూచించారు కమలాపురం పాలిటెక్నీకల్ విద్యార్థుల ప్రాజెక్టులకు - రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా బహుమతులు గెలుపొందరాని ఇది ఈ కళాశాల యొక్క విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం అన్నారు మొదటి స్థానం నిలవడం అభినందనీయం అభినందనీయమని అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో కూడా రెండవ స్థానాన్ని ఇవ్వడం ఆ ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ వారికి గతంలో ఆయన చెప్పిన విధంగానే ఆ విద్యార్థులకు 10,000 రూపాయలు నగదు బహుమతి అందించరు రానున్న కాంపిటేషన్ లో మొదటి రెండవ బహుమతులు మన పాలిటెక్నీకల్ విద్యార్థులుబాగా కృషి చేయాలి అని వారితో తెలిపారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల రెవెన్యూ మరియు ట్రెజరీ అధికారులు, పరిసర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు, స్థానిక పరిశ్రమల హెచ్ఆర్ ప్రతినిధులు మరియు ఈ కార్యక్రమానికి విరాళం అందించిన దాతలు పాల్గొన్నారు.కళాశాల విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించిన విలువైన సూచనలు ఇచ్చి, సృజనాత్మక ప్రాజెక్టులకు పేటెంట్లు తీసుకోవాలని సూచించారు. కళాశాల విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించిన విలువైన సూచనలు ఇచ్చి, సృజనాత్మక ప్రాజెక్టులకు పేటెంట్లు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులు, విద్యార్థులు మరియు సహాయక సిబ్బందికి గౌరవనీయ ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులు, విద్యార్థులు మరియు సహాయక సిబ్బంది కి ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. వాసుదేవ రెడ్డి ఖాదర్ భాష రాఘవరెడ్డి దివాకర్ రెడ్డి కంకర సుబ్బారెడ్డి దాదిరామయ్య మస్తానయ్య నారాయణ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న జిల్లా కోఆర్డినేటర్ ఉదయ్ శ్రీ



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని ఉమ్మడి జిల్లా గురుకుల సమన్వయకర్త ఉదయశ్రీ దర్శించుకున్నారు. దేవస్థానం వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ ఈశ్వరి దేవి మఠాధిపతి శ్రీ వీర శివ కుమార స్వాములవారిని దర్శించుకున్నారు. అనంతరం అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. వీరి వెంట ప్రిన్సిపల్ కే హరి ఉపాధ్యాయులు బసిరెడ్డి, బొల్లు రామ్మోహన్, గురు రత్నం, నాగభూషణం, సత్యం తదితరులు ఉన్నారు.

# భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



పీలేరు, మేజర్‌న్యూస్ : భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా నేడు పీలేరులోని శ్రీ లక్ష్మీ వృద్ధాశ్రమం నందు భారతీయ అంబేద్కర్ సేన నాయకులు కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూలి నాలుగు దశబ్దాలుగా బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ అగ్రకులాల పేద ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాడుతూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ బహుజన వర్గాల ప్రజల గుండెల్లో తనదైన శైలిలో చెరగని ముద్ర వేసుకున్నారని వీరు కొనియాడారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ ,ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం అమలయ్యేందుకు ఆయన ఎంతో కృషి చేశారు. ఇప్పటికి కూడా రెండు తెలుగు రాష్ట్రాలలో ఉచిత విద్యుత్ పథకం ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అమలవుతున్న ఘనత పిటిఎం శివప్రసాద్ పోరాట స్ఫూర్తిగా నిదర్శమని వీరు తెలిపారు. జ్యోతిరావు పూలే, పెరియార్, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గార్ల ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తూ వారి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ కుల నిర్మూలాన్ని నిర్మూలించేందుకు బౌద్ధాన్ని బహుజన ప్రజలకు చేరువయ్యేందుకు మదనపల్లి పట్టణ సమీపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండో అది పెద్ద బుద్ధుని విగ్రహాన్ని స్థాపించి సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఆరుమడకల నాగరాజ, వంగమల్ల గురునాథ, కటారి గంగాధర్ ,పల్లెపోగు హరినాథ, ముల్లంగి గురవయ్య, హరీష్ ,ఎస్సీ నాయకులు గుండ్లూరు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి సమిష్టి కృషి

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్.సవిత




కడప, మేజర్‌న్యూస్: జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ గత చరిత్ర చూస్తే 2014-19 లో రాష్ట్రంలో ఎక్కువ శాతం రోడ్లు వేసిన ఘనత తెదేపా ప్రభుత్వానికి దక్కుతుందని, గత ప్రభుత్వ పాలనలో రోడ్లను పట్టించుకోలేదని చెప్పారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలను సంతృప్త స్థాయిలో ప్రజలకు అందిస్తూనే గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ నష్టాలను పూడ్చుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోందన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం దిశగా వైఎస్ఆర్ కడప జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని ఇంచార్జి కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా ఇన్‌చార్జి మంత్రికి వివరించారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా. నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో మొదటి దశ ప్రతిపాదనలతో చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను 100శాతం పూర్తి చేయగలిగామన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపడుతున్న పనులు జిల్లాలో ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సాగుతున్నాయన్నారు. రానున్న వేసవిలో చేపట్టే ఉపాధి హామీ పనులను అత్యంత ప్రధాన్యమైన పనులను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాన్నారు. తద్వారా అన్ని గ్రామాల్లో సుస్థిరమయిన సామాజిక ఆస్తులను సృష్టించనున్నామన్నారు. మినీ గోకులాల నిర్మాణాలను మార్చిలోపు పూర్చి చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అవసరమయిన వారికి కొత్త వాటి మంజూరు కూడా చేయడం జరుగుతుందన్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వంలో ఒంటరి మహిళ లబ్దిదారులుగా నమోదయిన చాలామంది అక్రమంగా పెన్షన్లు పొందుతున్నారని, వారికి కుటుంబ భాగస్వామి ఉన్న కూడా గత ప్రభుత్వ నాయకులు వారిని మభ్యపెడుతూ లబ్దిదారులుగా మార్చారని, అలాగే డీజేబుల్ పెన్షన్ విషయంలో కూడా పారదర్శకంగా వ్యవహరించేలా చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి, జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వరనాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌జిఓ ప్రతినిధుల చైతన్య సదస్సు




కలసపాడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రాజధాని అమరావతిలో రాష్ట్రస్థాయి ఎన్జీవో ప్రతినిధుల చైతన్య కార్యక్రమం మంగళవారం విజయవాడ ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు వంగి పురం రెడ్డన్నా ఆధ్వర్యంలో జిల్లా స్తాయి ఎన్ జి ఓ ప్రతినిధులు,, జిల్లా స్థాయి లో పని చేస్తున్న దళిత వేదిక ప్రతినిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర పరిది లో దళితులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడం జరిగుతుందని ఆయన పిల్లునిచ్చారు.డీ బి ఎఫ్ ప్రతినిదులు మేళం భాగ్య రావు, ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రటరీ యోహాను,దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు ఓబయ్యా, ఆద్వర్యంలో జిల్లా కన్వీనర్ బింగి ఓబులేసు , జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కన్నెల్యూరి లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## గుంటు మడుగు సుధాకర్ రాజు మృతి బాధాకరం: వైసిపి నేత రామిరెడ్డి ధ్వజారెడ్డి

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు మండలానికి చెందిన పందేటి వారి పల్లె గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు గుంటుమడుగు సుధాకర్ రాజు (76) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని రైల్వేకోడూరు వైసీపీ సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. వైసిపి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వాళ్ళల్లో గుంట మడుగు సుధాకర్ రాజు మొదటి వారని ఆయన చేసిన సేవలు మరువరానివని ధ్వజారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని అన్నివేళలా వైసిపి పార్టీ తప్పక అండగా ఉంటుందని ఆయన కుటుంబ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయి, సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఉప్పరపల్లి సర్పంచ్ ఆనాల కవితా చెంగల్రెడ్డి, దార్ల చంద్రశేఖర్, రామకృష్ణ, అనంతరాజుపేట షఫి, శెట్టిగుంట షఫీ, రమేష్ వర్మ, కృష్ణారెడ్డి, రాజగోపాల్ తో పాటు కోడూరు వైసీపీకి చెందిన ప్రముఖులు సుధాకర్ రాజుమృతికి సంతాపాన్ని తెలియజేశారు.




## మదనపల్లె తహశీల్దారుగా ధనుంజయులు

**మదనపల్లె,మేజంన్యూస్ :** మదనపల్లె మండల తహశీల్దారుగా ధనుంజయులును నియమిస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకురి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇక్కడ తహశీల్దారుగా పనిచేస్తున్న ఖాజాబీని నిమ్మనపల్లె మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మదనపల్లెతహశీల్దార్‌నిమ్మనపల్లికు,నిమ్మనపల్లిలోపనిచేస్తున్న తహశీల్దారును మదనపల్లికు బదిలీ చేయడంపై చర్చనీయాంశంగా మారింది. త్వరలోనే వారికి కేటాయించిన స్థానాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్న కూటమి ప్రభుత్వం

– ప్రజల పక్షాన వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుంది – వైకాపా నియోజకవర్గం ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్

**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు చేయడంలో కూటమి సర్కార్ చేతులెత్తేసిందని వైకాపా నియోజకవర్గం ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం నిమ్మనపల్లి మండలం,ముష్టూర్ పంచాయతీ,చల్లవారిపల్లెలో ఏర్పాటు చేసిన వైకాపా కార్యకర్తల సమావేశానికి నిస్సార్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ఏడు నెలలైనా సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు.కేవలం ఒక్క పెన్షన్ కార్యక్రమాన్ని మాత్రంఅమలుచేసిచేతులుదులుపుకుందని విమర్శించారు.గత ఐదేళ్ల కాలంలో వైకాపా అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు అండగా నిలిచారని,సంక్షేమ పాలనకు సరైన నిర్వచనం చెప్పారని కొనియాడారు.రెండు సంవత్సరాల పాటు కరోనా మహమ్మారి విలయతాండవం చేసినప్పటికీ సంక్షేమ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేశారని కొనియాడారు.ప్రస్తుతం వైసిపి కార్యకర్త లను గ్రామాల్లో ఇబ్బందులు పెడుతున్నారని,ఇది సమంజసం కాదన్నారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని,అందరికీ అండగా ఉంటామని భరోసానిచ్చారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని,అది కూటమి నాయకులు గ్రహించాలని చురకలంటించారు.మదనపల్లి నియోజకవర్గంలో తనతోపాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలు వైకాపా కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని,




వైఎస్ఆర్సిపి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందనిఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లిమండలనాయకులుఆర్.ఐ రమ ణారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రెడ్డి, ముష్టూర్‌సర్పంచ్‌చంద్రాయుడు,మదనపల్లి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఖాన్,కొత్తపల్లి మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హంద్రీ-నీవా కాలువ నీటి సామర్థ్యాన్ని పెంచితీరాల్సిందే

– రాయలసీమ ప్రాంతానికి సాగునీరు,త్రాగునీరు అందించాలి – సీపీఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** హంద్రీ–నీవా కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచి, రాయలసీమ ప్రాంతానికి సాగునీరు,త్రాగునీరు అందించాలని,మదనపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు మంచినీరు అందించాలని అందుకు సంబంధించిన నిధులను రాబోయే బడ్జెటులో కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి అధ్యక్షతన నిర్వహించారు.ఈ ధర్నాకు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్,బహుజన సేన రాష్ట్ర నాయకులు శ్రీచందు,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి,జిల్లా కార్యవర్గ సభ్యులు,కృష్ణప్ప,సాంబశివ,మనోహర్ రెడ్డి,సుదీర్ కుమార్,టి.ఎల్ వెంకటేష్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలైన కర్నూలు,నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి,చిత్తూరు,అన్నమయ్య జిల్లాలకు హంద్రీనీవా ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 6 లక్షలకు పైగా ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉందన్నారు.2012 నుంచి కర్నూలు,అనంతపురం జిల్లాలకు నీరు వస్తున్నా ఒక్క ఎకరం ఆయకట్టుకు సాగునీరు ఇవ్వకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. మొదటి దశ కింద అనంతపురం జిల్లాలో 3.45లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి పంట కాలువలు తవ్వలేదన్నారు.ప్రభుత్వాలు మారుతున్నా రాయలసీమ సాగునీటి వనరుల అభివృద్ధి ఆశించినంతగా జరగడం లేదన్నారు.



పంట కాలువల కోసం భూసేకరణ కూడా పూర్తి అయిందన్నారు.హంద్రీ–నీవా నుంచి 10 వేల క్యూసెక్కుల నీరు రావడానికి కాలువ వెడల్పు చేయాల్సిన అవసరం ఉందన్నారు.3450 క్యూసెక్కుల నుంచి 6300 క్యూసెక్కుల నీరును విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిందన్నారు.ప్రస్తుతం కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ వేయడానికి 404, 405 జీవోలను విడుదల చేసిందన్నారు.రూ.930 కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు.అయితే కాలువ వెడల్పు చేయకుండా ఇది సాధ్యమయ్యే పరిస్థితి లేదన్నారు.కాలువ లైనింగ్ పనుల వలన భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందన్నారు.ఇదే భావనను రైతు సంఘాలు జలసాధన కమిటీ ఇతర రాజకీయ పార్టీలు వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. హంద్రీ–నీవా కాలువ వెడల్పు చేయడం,పంట కాలువలను తవ్వడం కార్యక్రమాలను తక్షణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు హరి,ఏఐటీయూసీ నాయకులు సురేష్ కుమార్,దేవా,తిరుమల,సలీం బాషా,వేణు గోపాల్ రెడ్డి,రఘునాథ్,తంబయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించాలి : ఎన్‌యస్‌యుఐ జాతీయ పిలుపుమేరకు నిరసన

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం ఆర్.ఎస్.ఎస్ ను నిషేధించాలి అని ఎన్.ఎస్.యూ.ఐ జాతీయ పిలుపుమేరకు నేడు పీలేరు అంబేద్కర్ కూడలి నందు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేక ఆర్.ఎస్.ఎస్ ను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఆర్.ఎస్.ఎస్ రాజ్యాంగాన్ని గౌరవించదని కేవలం మనస్ఫూర్తిని ఉన్నతమైనదిగా పరిగణిస్తుందని తెలియజేశారు. దళితులు వెనుకబడిన వర్గాల హక్కులను నిరాకరించడం అదేవిధంగా మహిళల హక్కులను వ్యతిరేకిస్తూ స్త్రీ వ్యతిరేక విధానాలను ప్రోత్సహిస్తుందని ఎద్దేవాచేశారు. ముస్లింల పై మరియు క్రిస్టియన్లపై ఆర్.ఎస్.ఎస్ దాడులను ప్రోత్సహించడాన్ని తీవ్రంగా ఎన్.ఎస్. యూ.ఐగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. దశాబ్దాలుగా త్రివర్ణ పతాకాన్ని స్వీకరిం చేందుకు నిరాకరించిన చరిత్ర ఆర్.ఎస్.ఎస్ ది అని అన్నారు. ప్రభుత్వంలో విద్య పరిపా




లన ఆర్.ఎస్.ఎస్ చొరబాటు దేశ అభివృద్ధి పై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణం ఆర్.ఎస్.ఎస్ ను అన్ని సాధించాలనికొద్దిగాడిమాండ్‌చేశారు.లేనిపక్షంలోదేశవ్యాప్తంగా ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడతాము అని తెలియజేశారు.కార్యక్రమంలోఎన్‌ఎస్‌యూఐనాయకులు సాంబ,సాయి,రెడ్డి పాల్గొన్నారు.

## గుంటు మడుగు సుధాకర్ రాజు మృతి బాధాకరం: వైసిపి నేత రామిరెడ్డి ధ్వజారెడ్డి

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు మండలానికి చెందిన పందేటి వారి పల్లె గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు గుంటుమడుగు సుధాకర్ రాజు (76) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని రైల్వేకోడూరు వైసీపీ సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. వైసిపి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వాళ్ళల్లో గుంట మడుగు సుధాకర్ రాజు మొదటి వారని ఆయన చేసిన సేవలు మరువరానివని ధ్వజారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని అన్నివేళలా వైసిపి పార్టీ తప్పక అండగా ఉంటుందని ఆయన కుటుంబ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయి, సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఉప్పరపల్లి సర్పంచ్ ఆనాల కవితా చెంగల్రెడ్డి, దార్ల చంద్రశేఖర్, రామకృష్ణ, అనంతరాజుపేట షఫి, శెట్టిగుంట షఫీ, రమేష్ వర్మ, కృష్ణారెడ్డి, రాజగోపాల్ తో పాటు కోడూరు వైసీపీకి చెందిన ప్రముఖులు సుధాకర్ రాజుమృతికి సంతాపాన్ని తెలియజేశారు.




## మదనపల్లె తహాశీల్దారుగా ధనుంజయులు

**మదనపల్లె,మేజంన్యూస్** : మదనపల్లె మండల తహాశీల్దారుగా ధనుంజయులును నియమిస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకురి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇక్కడ తహాశీల్దారుగా పనిచేస్తున్న ఖాజాబీని నిమ్మనపల్లె మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మదనపల్లెతహాశీల్దార్‌నిమ్మనపల్లికు,నిమ్మనపల్లిలోపనిచేస్తున్న తహాశీల్దారును మదనపల్లికు బదిలీ చేయడంపై చర్చనీయాంశంగా మారింది. త్వరలోనే వారికి కేటాయించిన స్థానాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్న కూటమి ప్రభుత్వం

– ప్రజల పక్షాన వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుంది – వైకాపా నియోజకవర్గం ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్

**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు చేయడంలో కూటమి సర్కార్ చేతులెత్తేసిందని వైకాపా నియోజకవర్గం ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం నిమ్మనపల్లి మండలం,ముష్టూర్ పంచాయతీ,చల్లవారిపల్లెలో ఏర్పాటు చేసిన వైకాపా కార్యకర్తల సమావేశానికి నిస్సార్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ఏడు నెలలైనా సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు.కేవలం ఒక్క పెన్షన్ కార్యక్రమాన్ని మాత్రంఅమలుచేసిచేతులుదులుపుకుందని విమర్శించారు.గత ఐదేళ్ల కాలంలో వైకాపా అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు అండగా నిలిచారని,సంక్షేమ పాలనకు సరైన నిర్వచనం చెప్పారని కొనియాడారు.రెండు సంవత్సరాల పాటు కరోనా మహమ్మారి విలయతాండవం చేసినప్పటికీ సంక్షేమ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేశారని కొనియాడారు.ప్రస్తుతం వైసిపి కార్యకర్త లను గ్రామాల్లో ఇబ్బందులు పెడుతున్నారని,ఇది సమంజసం కాదన్నారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని,అందరికీ అండగా ఉంటామని భరోసానిచ్చారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని,అది కూటమి నాయకులు గ్రహించాలని చురకలంటించారు.మదనపల్లి నియోజకవర్గంలో తనతోపాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలు వైకాపా కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని,



వైఎస్ఆర్సిపి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందనిఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లిమండలనాయకులుఆర్.ఐ రమ ణారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రెడ్డి, ముష్టూర్‌సర్పంచ్‌చంద్రాయుడు,మదనపల్లి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఖాన్,కొత్తపల్లి మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి : ఎన్‌యస్‌యుఐ జాతీయ పిలుపుమేరకు నిరసన

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం ఆర్.ఎస్.ఎస్ ను నిషేధించాలి అని ఎన్.ఎస్.యూ.ఐ జాతీయ పిలుపుమేరకు నేడు పీలేరు అంబేద్కర్ కూడలి నందు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేక ఆర్.ఎస్.ఎస్ ను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఆర్.ఎస్.ఎస్ రాజ్యాంగాన్ని గౌరవించదని కేవలం మనస్మృతిని ఉన్నతమైనదిగా పరిగణిస్తుందని తెలియజేశారు. దళితులు వెనుకబడిన వర్గాల హక్కులను నిరాకరించడం అదేవిధంగా మహిళల హక్కులను వ్యతిరేకిస్తూ స్త్రీ వ్యతిరేక విధానాలను ప్రోత్సహిస్తుందని ఎద్దేవాచేశారు. ముస్లింల పై మరియు క్రిస్టియన్లపై ఆర్.ఎస్.ఎస్ దాడులను ప్రోత్సహించడాన్ని తీవ్రంగా ఎన్.ఎస్. యూ.ఐగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. దశాబ్దాలుగా త్రివర్ణ పతాకాన్ని స్వీకరిం చేందుకు నిరాకరించిన చరిత్ర ఆర్.ఎస్.ఎస్ ది అని అన్నారు. ప్రభుత్వంలో విద్య పరిపాలన ఆర్.ఎస్.ఎస్ చొరబాటు దేశ అభివృద్ధి పై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణం ఆర్.ఎస్.ఎస్ ను అన్ని సాధించాలనికొద్దిగాడిమాండ్‌చేశారు.లేనిపక్షంలోదేశవ్యాప్తంగా ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడతాము అని తెలియజేశారు.కార్యక్రమంలోఎన్‌ఎస్‌యూఐనాయకులు సాంబ,సాయి,రెడ్డి పాల్గొన్నారు.

